### గుంట కూడా తడవదు



మూడు గంటల కరెంటుతో గుంట కూడా తడవదు. వ్యవసాయానికి 3 గంటల కరెంటుచాలని, 24 గంటల కరెంటు వద్దని రేవంత్‌రెడ్డి మాట్లాడడం ఆయన అవగాహనా రాహిత్యానికి నిదర్శనం. కాంగ్రెస్ హయాంలో కరెంటు కోతలే. రైతులను మోసం చేయడానికి ఇవి కాంగ్రెస్ నాయకులు చెబుతున్న మాయ మాటలు. రాష్ట్రంలో వ్యవసాయానికి 24 గంటల కరెంటుతో రైతులు సంతోషంగా సాగు చేసుకుంటున్నారు.

- పసుల సురుణమ్మ, గ్రామం గోరేపల్లి, యాలాల మండలం



# బీఆర్ఎస్‌తో సంక్షేమం..
# కాంగ్రెస్‌తో సంక్షోభం

**కాంగ్రెస్ పాలనలో కరెంట్ కష్టాలు తప్పవంటున్న రైతాంగం**
**నిత్యం కరెంట్ కోతలతో**
**పంటలు ఎండిపోతాయని రైతుల ఆవేదన**
**బీఆర్ఎస్ పాలనలోనే పండుగలా వ్యవసాయం**
**కొనసాగుతుందంటున్న జిల్లా రైతాంగం**

**గత కాంగ్రెస్ పాలనలో రైతులు ఎన్నో ఇబ్బందులకు ఓర్చి వ్యవసాయం చేసేవారు. రాత్రి వేళల్లో పొలాలకు వెళ్లి పంటలకు నీరు పారించేవారు. ప్రతినిత్యం కరెంట్ కోతలతో ఎప్పుడు కరెంట్ వస్తుందో తెలియక.. పనులన్నీ మానేసుకొని పడిగాపులు కాసి పంట సాగు కోసం పడ్డ తిప్పలు అన్నీ ఇన్నీ కావు. రెండు, మూడు గంటల కరెంట్‌తో పంటలకు నీరు సరిపోక ఎండిపోయి రైతులు నష్టాల పాలయ్యేవారు. వ్యవసాయం దండుగ అనుకొన్న రైతాంగానికి బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చినంక భరోసాను కల్పించి ఉచితంగా 24 గంటల అందిస్తూ వారికి అండగా నిలిచింది. దీంతో వ్యవసాయాన్ని పండుగలా చేసుకుంటూ రైతుల జీవితాల్లో వెలుగులు నింపింది. అదే విధంగా వ్యవసాయ రంగానికి, రైతులకు ధరణి పోర్టల్ ఎంతో ఉపయోగపడుతుంది. అటు ప్రభుత్వానికి పంట అంచనా, ఇటు రైతులకు భూముల క్రయవిక్రయాల విషయంలో ఎలాంటి అవకతవకలు లేకుండా పకడ్బందీగా రిజిస్ట్రేషన్లు, మ్యుటేషన్లు చేపట్టవచ్చు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ధరణిని తీసివేస్తే దళారులు రాజ్యమేలుతారు. భూ హక్కుల విషయంలో రైతులు భద్రత, రక్షణ కోల్పోయి భూ సమస్యలు తలెత్తుతాయి. ఇలాంటి వాటిని రూపుమాపాలంటే ధరణి పోర్టల్ తప్పనిసరిగా ఉండాలంటున్నది జిల్లా రైతాంగం.**

### ధరణిని తీసేస్తే భూములు గోల్‌మాల్



సన్న, చిన్నకారు రైతులను మభ్య పెట్టే విధంగా ఎన్నికల్లో లబ్ధిపొందాలని రైతాంగాన్ని అయోమయానికి గురి చేస్తుంది. ఎన్నికల పబ్బం గడుపుకోవడానికి 3 గంటల కరెంటు అంటున్న కాంగ్రెస్‌పై రైతు లోకం మండిపడుతుంది. ధరణితోనే మా భూములు భద్రంగా ఉంటాయి. కాంగ్రెస్ భూమాతను తీసుకు వస్తే దళారులు, పైరవీకారులదే రాజ్యం మళ్లీ వస్తుంది. భూ యజమానులకు తెలియకుండా ఒకరి భూమి మరొకరి పేరుపై బదలాయించడం వంటి అక్రమాలకు ఆస్కారం కలుగుతుంది.

గుర్రాల నర్సిరెడ్డి, లక్ష్మీనారాయణపూర్, మండలం యాలాల

### పది గుంటల పొలం పారదు..



కాంగ్రెసోళ్లని నమ్మితే మళ్లీ కరెంట్ కష్టాలే... ఏండ్ల తరబడి అధికారంలో ఉన్న కాంగ్రెసోళ్లు రైతులను అస్సలు పట్టించుకోలేదు. వారి పాలనలో అందించిన కరెంట్‌తో వ్యవసాయం ఆగమైంది. రాత్రుళ్లు పొలాలకు నీళ్లు పెట్టడానికి పోయి ఎంతో మంది రైతులు ఇబ్బందులు పడ్డారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కరెంట్ కష్టాలు అన్ని తొలగిపోయాయి. కాంగ్రెస్ నాయకులు చెబుతున్న 3 గంటల కరెంట్‌తో పది గుంటల పొలం కూడా తడవదు. 10 హెచ్‌పీ మోటర్‌తో రైతులపై ఆర్థిక భారం పడుతుంది.

-భిక్షపతియాదవ్, వంపుగూడెం, కుల్కచర్ల మండలం

### కష్టాలే మిగులుతాయి..



రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని సీఎం కేసీఆర్ 24 గంటల ఉచిత కరెంట్, సాగు నీరు అందిస్తూ సాగును పండుగలా చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రైతులకు 3 గంటల కరెంట్ సరిపోతుందని చెప్పడం సరికాదు. ప్రశాంతంగా ఉన్న రైతుల బతుకులు ఆగం చేయడానికి కాంగ్రెస్ నాయకులు ప్రయత్నం చేస్తున్నరు. అలా జరిగితే రైతన్నకు మళ్లీ పాతరోజులే వచ్చి సకాలంలో కరెంట్ సరఫరాలేక పంటలు ఎండిపోయి కష్టాలే మిగులుతాయి.. అలాంటి పరిస్థితి రాకుండా ఉండాలంటే సీఎం కేసీఆర్ ప్రభుత్వమే మూడోసారి రావాలి.

ఎదిరె మాణిక్యం, రైతు, దేవునిఎర్రవల్లి (చేవెళ్ల)

### కరెంటు ఎప్పుడు వచ్చేదో తెల్వదు..



వెనుకటికి కరెంటు లేక పంటలు సాగుచేసుకుంటందుకు మస్తు ఇబ్బంది అయ్యేది. కాంగ్రెస్ పాలనలో కరెంటు ఎప్పుడు వస్తదో... ఎప్పుడు పోతదో తెల్వని పరిస్థితి నెలకొనేది. కాని, ముఖ్యమంత్రి కేసీఆర్ వ్యవసాయానికి 24గంటల కరెంటు ఇచ్చి రైతులను ఆదుకుంటున్నడు. రైతుల పట్ల ఎలాంటి అవగాహన లేకుండా రేవంత్‌రెడ్డి 3గంటల కరెంటు సరిపోతుందని చెప్పటం మంచిది కాదు.

- లక్ష్మమ్మ మహిళారైతు, ఇబ్రహీంపట్నం

### రాత్రిపూట పొలాలకు పోయేది..



కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతులకు కరెంట్ కష్టాలు తప్పవు. ఉమ్మడి రాష్ట్రంలో వ్యవసాయానికి కరెంట్ సరిగ్గా ఇవ్వకపోవడంతో అన్నదాతలు అనేక ఇబ్బందులు పడ్డారు. ఇచ్చే మూడు, నాలుగు గంటల కరెంట్ కూడా రాత్రిపూట, పగటి పూట రెండు విడుతల్లో ఇచ్చేవారు. పంటలకు నీరుపెట్టేందుకు రాత్రిపూట పొలాల కాడికి పోయి అవస్థలు పడేవాళ్లం. కానీ రైతుబిడ్డగా సీఎం కేసీఆర్ వ్యవసాయానికి 24గంటల నిరంతర కరెంట్ అందిస్తుండడంతో ఆ బాధలు పోయినయ్.

- సునుగంటి పాపిరెడ్డి, రైతు కుమ్మరిగూడ(షాబాద్)

ధరణి

### ఎకరం భూమి సాగు చేయలేము



కాంగ్రెస్ పార్టీ ఇస్తామంటున్న 3గంటల కరెంట్‌తో ఎకరం భూమిని కూడా సాగు చేయలేము. బీఆర్ఎస్ ప్రభుత్వంలో 24 గంటల ఇవ్వడం ద్వారా రైతులకు కష్టాలు తీరాయి. ఇప్పుడిప్పుడే రైతులు సంతోషంగా ఉంటున్నారు. రైతులు సంతోషంగా ఉండడం కాంగ్రెస్ పార్టీకి ఇష్టం లేనట్లుంది. 10 హెచ్‌పీ మోటర్లు వాడే పరిస్థితి రైతులకు లేదు. కాంగ్రెస్ పార్టీ రైతులను నమ్మించి గొంతుకోసే ప్రయత్నం చేస్తుంది. రైతులు అందరూ బీఆర్ఎస్ పక్షాన ఉన్నారు. 24 గంటల కరెంట్‌తోనే రైతులకు లాభం.

- వెంకటేశ్, రైతు,తుర్కయంజాల్ మున్సిపాలిటీ)



### పంటలను పండించలేం..



గత కాంగ్రెస్ పాలనలో కరెంటు కోసం ఎన్నో కష్టాలు పడ్డాం. మూడు గంటల కరెంట్‌తో వ్యవసాయం చేయలేం. రైతు బిడ్డ, సాగు కష్టాలు తెలిసిన కేసీఆర్ సీఎంగా ఉండటం తెలంగాణ రైతుల అదృష్టం. 10 హెచ్‌పీ మోటర్లను పెట్టుకుని మూడు గంటల కరెంటుతో పంటలను పండించలేం. అందరూ ఒకేసారి మోటర్లు వేస్తే ట్రాన్స్‌ఫార్మర్లపై లోడ్ ఎక్కువ పడి కాలిపోతాయి. కాంగ్రెస్ మళ్లీ రైతులను మోసం చేయాలని చూస్తున్నది. వారికి ఓటుతో ప్రజలు బుద్ధి చెప్పాలి.

- కుంచము శివకుమార్, చేవెళ్ల